


19 వ వసంతంలోకి ...

సూర్య

www.suryaa.com

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

సోమవారం 15 డిసెంబర్ 2025


## కోట్ల ఖర్చులతో.....

# గ్రామపంచాయతీ ఎన్నికలు

### మల్లెపల్లి మల్కాపూర్ గ్రామాలు కేంద్రంగా డబ్బు రాజకీయాలపై హాట్ టాపిక్



**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండలంలో ఇటీవల ముగిసిన గ్రామపంచాయతీ ఎన్నికలు రాజకీయంగా కాకుండా ఆర్థికంగా హాట్ టాపిక్‌గా మారాయి. కోట్ల రూపాయల ఖర్చుతో ఎన్నికలు జరిగాయని గ్రామాల వారీగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా మల్లెపల్లి, మల్కాపూర్, గుంతపల్లి గ్రామాలు మండలంలోనే అత్యంత ఖరీదైన ఎన్నికలుగా చర్చనీయాంశంగా మారాయి

మల్లెపల్లిలో కోట్ల రూపాయల ఖర్చు రికార్డు?

మల్లెపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఒక అభ్యర్థి కోటి రూపాయల వరకు ఖర్చు చేశాడని గ్రామంలో జోరుగా ప్రచారం సాగుతోంది. ఇదే గ్రామంలో మరో ఇద్దరు నేతలు 70 లక్షల వరకు, మరికొందరు 40 లక్షల వరకు ఖర్చు చేసినట్లు చర్చించుకుంటున్నారు. మండలంలోనే అత్యంత ఖ రీ ద ై న గ్రామపంచాయతీ

మిగతా 2 లో..

## హరీష్ రావు మీద కోపంతో కాంగ్రెస్‌లోకి వెళ్ళాడు అని కెసిఆర్ కూతురు చేసే

# తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నా జగ్గారెడ్డి

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

నేను కాంగ్రెస్ లో చేరడం వల్ల సంగారెడ్డి కి ఐఐటీ.. పటాన్ చేరు నుండి ఫోర్ వే లైన్ ఇచ్చారు జిల్లాలో హరీష్ రావు... నాకు పోటిటికల్ వార్ సహజంగానే ఉంటుంది హరీష్ రాజకీయం వెనక నుండి పొడిచే రాజకీయం.. నాది డైరెక్ట్ ఎటాక్ రాజకీయం ఉంటుందివ్యూహం..ప్రతి వ్యూహం రాజకీయాల్లో మామూలే ఉమ్మడి మెదక్ జిల్లాలో కాంగ్రెస్ నుండి నేను.. నుండి హరీష్



కోట్లాడుతూనే ఉంటాంది అగదు ..ఇది రాష్ట్ర ప్రజలకు తెలుసు కెసిఆర్ కూతురు కి తెలియక పోవడం విచారకరం హరీష్ రావు..నేను రాజకీయ శత్రువులమే అయినా..పని విషయంలో ఇద్దరం పని పురుగులం సంగారెడ్డి లో నేను రాహుల్ గాంధీ సభ పెట్టిన అని హరీష్ ను కేసీఆర్ తిట్టాడు ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో హరీష్ నన్ను ఓడగొట్టాలనీ చూశాడు జగ్గారెడ్డి . హరీష్ రావు మీద కోపం తోనే... జగ్గారెడ్డి పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరారు అని కవిత అన్నది . రాజకీయంగా ఎప్పుడైనా ఘర్షణ ఉంటది . సంగారెడ్డి జిల్లా కేంద్రం కాబట్టి టార్గెట్ గా పని చేస్తారు . కవిత సోషల్ మీడియా ఇప్పుడు ప్రచారం చేస్తుంది . జగ్గారెడ్డి అసలు పార్టీ ఎందుకు మారాడు అనేది ఎవరికి తెలియదు . హరీష్ రావు మీద కోపం మీద కానీ... వ్యతిరేకంగా కానీ పార్టీ మారలేదు. నేను పార్టీ విడటానికి.. హరీష్ రావు కి సంబంధం లేదు.. కారణం కూడా కాదుహరీష్ రాజకీయం వేరు.. జగ్గారెడ్డి రాజకీయం వేరు . కవిత ఇచ్చిన స్టేట్మెంట్ తప్పు.. . కవిత సోషల్ మీడియా టీం.. మళ్ళీ రిపీట్ చేయకండి కవిత.. కేసీఆర్ కూతురు కాబట్టి లీడర్ అయ్యింది.నేను వ్యక్తిగతంగా ఎదిగిన వాణ్ణి మీ పంచాయతీ లో మమ్మల్ని ఎందుకు ఇరికిస్తున్నావు కాంగ్రెస్ లో చేరడానికి కారణం రాజశేఖర్ రెడ్డి నా రాజకీయం నచ్చి నా మిత్రుడు కుసుమ కుమార్ తో కబురు పంపించారు. మున్సిపల్ ఎన్నికల్లో జగ్గారెడ్డి నీ తట్టుకోలేం అని మా జిల్లా నాయకులు కి చెప్పారు . మున్సిపాలిటీ లు గెలుచుకోవడం కోసం అప్పట్లో వ్యాస్ ను సంగారెడ్డి లో పోస్టింగ్ ఇచ్చారు . నన్ను హౌస్ అరెస్ట్ చేశారు..కోపం తోటి జనం బూత్ ల మీద పడ్డారు.. గెలిపించాం . అప్పుడు దగ్గరికి తీసుకెళ్లాడు జెట్టి కుసుమ . ఇష్టపూర్వకంగా పార్టీలోకి రా.. ఐఐటీ..ఫోర్ లైన్ హైవే ఇస్తా వచ్చేయ్ అని చెప్పారు . కానీ ఐఐటీ అంటే ఎప్పుడూ నాకు తెలియదు . హరీష్ రావు పై కోపం తో ను వదిలేయలేదు %ూ=% ఐఐటీ.. ఫోర్ లైన్ హైవే ఇస్తా అన్నారని కాంగ్రెస్ లోకి వచ్చా ఐఐటీ కోసం 600 ఎకరాలు భూమి ఉందా అని అడిగారు . రైతులకు అడిగినంత పరిహారం ఇచ్చి భూములు తీసుకున్నాం . ఐఐటీ ఇస్తా దాని దగ్గర భూమి కొను అని కూడా చెప్పారు వైఎస్..కానీ భూమి వద్దు ఐఐటీ ఇవ్వండి అని చెప్పిన .అప్పుడు ఐఐటీ.. కంది లో ప్రకటన చేశారు కెసిఆర్ కూతురికి అవగాహన లేదు.. ఆలోచన లేదు. ఎందుకు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారో తెలియదు నాకు కవితకు అప్పుడు రాజకీయాల్లో అ ఆ లు కూడా తెలియదు కదా..?. కేసీఆర్..చంద్ర బాబు కూడా కాంగ్రెస్ నుండి బయటకు వెళ్లిన వాడే. కాంగ్రెస్ అనే సముద్రంలో కలిసిన

మిగతా 2 లో..

# చలి దాటికి మంటలతో ఉపశమనం

**జిన్నారం మేజర్ న్యూస్:**



తెలంగాణలో మరోసారి చలి పెరిగింది. నగర శివారుకు సరిహద్దులో ఉన్న జిన్నారం,గడ్డపోతారం, మున్సిపాలిటీ,గ్రేటర్ బొల్లారం లలో ఉదయం, రాత్రి వేళల్లో చలి పంజా విసురుతోంది. దీంతో ప్రజలు బయటకు రావాలంటే జంకుతున్నారు. ఆదివారం ఉదయం పొగ మంచు కురుస్తుండడంతో రోడ్డుపై వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. అటవీ ప్రాంతం కావడంతో చలి దాటికి పెద్ద మనుషులు, పిల్లలు ఉపశమనం కోసం మంటలు వేసుకుంటున్నారు. ఉష్ణోగ్రతలు కనిష్ట స్థాయికి పడిపోతున్నాయి.

## ప్రశాంతంగా ముగిసిన

# రెండవ విడత ఎన్నికల పోలింగ్

**పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**

**ఎన్నికల జనరల్ అబ్జర్వర్ కార్తీక్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించు కునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య చౌటుకూరు మండలం లోని చౌటకూర్, సుల్తాన్ పూర్ గ్రామపంచాయతీలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రం లోని ఏర్పాట్లను,వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం రెండవ విడతలో 229 సర్పంచ్ స్థానాలకు,1941 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. కలెక్టర్ పర్యవేక్షణలో ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహిర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాల పరిధిలోఓటింగ్, కౌంటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా



మిగతా 2 లో..

### కోట్ల ఖర్చులతో.....

# గ్రామపంచాయతీ ఎన్నికలు



(మొదటి పేజీ తరువాయి..)

ఎన్నికగా మల్లెపల్లి పేరు మార్మోగుతోంది.

మల్కాపూర్‌లో 3 నుండి 5 కోట్ల వరకు ఖర్చు ప్రచారం

మేజర్ గ్రామమైన మల్కాపూర్ లో ఎన్నికల ఖర్చు సుమారు మూడు నుండి 5 కోట్ల రూపాయల వరకు వెళ్లిందని ప్రచారం.పట్టణానికి సమీపంలో ఉండడం, నేషనల్ హైవే పక్కన ఉండడం, విలువైన భూములు, ఫంక్షన్ హాల్స్, ప్రైవేట్ పాఠశాలలు, వ్యాపార సముదాయాల వల్ల మల్కాపూర్ మండలంలోనే అత్యంత ఆదాయ వనరులు కలిగిన గ్రామంగా గుర్తింపు పొందింది.

గ్రామపంచాయతీ ఆదాయం లక్షల్లో ఆశల్లో నేతలు

మల్లెపల్లి గ్రామానికి ప్రతి సంవత్సరం సుమారు రూ. 1.40 కోట్ల వరకు టాక్స్ రూపంలో ఆదాయం వస్తుండటం ఎన్నికలపై ఆసక్తిని మరింత పెంచింది.పారిశ్రామిక వాడగా అభివృద్ధి చెందిన ఈ గ్రామాలపై భవిష్యత్తులో మరింత ఆదాయం వచ్చే అవకాశాలు ఉండటంతో నేతలు భారీగా పెట్టుబడులు పెట్టినట్లు సమాచారం.

ఓటర్లకు వేలల్లో పంపిణీ ప్రచారం ?

సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు మెంబర్లు కూడా ఓటర్లకు రూ. 2,000 నుంచి రూ. 5,000 వరకు పంపిణీ చేశారని విస్తృత ప్రచారం.కొన్ని గ్రామాల్లో ఒక్కో అభ్యర్థి రూ. 50 లక్షల పైగా ఖర్చు చేసినట్లు గ్రామస్తులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు

ఉప సర్పంచ్ పదవికీ లక్షల లావాదేవీలు

ఎన్నికల అనంతరం ఉప సర్పంచ్ పదవికీ పెద్ద ఎత్తున డబ్బు రాజకీయాలు జరిగినట్లు ప్రచారం.ప్రతి వార్డు మెంబర్‌కు లక్షల రూపాయల్లో ఖర్చు చేసి ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించారని కొండాపూర్ మండలమంతా వైరల్ అవుతోంది.

ట్రిపుల్ ఆర్ రియల్ ఎస్టేట్ ప్రభావం

సంగారెడ్డి పట్టణానికి సమీపం, రాబోయే ట్రిపుల్ ఆర్ రోడ్డు, రియల్ ఎస్టేట్ విస్తరణతో కొండాపూర్ మండల భూముల విలువ అమాంతం పెరుగుతోంది.ఈ కారణంగానే అనేక మంది కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి ప్రజాప్రతినిధులు కావాలని పోటీ చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ప్రజాస్వామ్యంపై ప్రశ్నలు

కోట్ల రూపాయలు ఖర్చులతో జరిగిన ఈ ఎన్నికలు ప్రజాస్వామ్య విలువలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.డబ్బే ఎన్నికల ఫలితాలను నిర్ణయిస్తుందా? అనే చర్చ గ్రామీణ రాజకీయాల్లో మళ్లీ మొదలైంది.

### హరీష్ రావు మీద కోపంతో కాంగ్రెస్‌లోకి వెళ్ళాడు అని కెసిఆర్ కూతురు చేసే

# తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నా జగ్గారెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

నది లాంటి వాడే జిల్లాలో రాజకీయంగా హరీష్..జగ్గారెడ్డి మధ్య వార్ నడుస్తూనే ఉంటది నేను రాహుల్ గాంధీ సభ పెడితే హరీష్ రావు ను కేసీఆర్ పిలిచి తిట్టిండు అందుకు నెక్స్ట్ ఎన్నికల్లో నన్ను హరీష్ ఒడగొట్టాలని చూశాడు

నేను డైరెక్ట్ రాజకీయం చేస్తా హరీష్ రావు వెనక నుండి పొడుస్తడు నేను డైరెక్ట్ రాజకీయం చేస్తా హరీష్ రావు వెనక నుండి పొడుస్తడు సీఎం అవుతా అని ఎవరైనా అంటే నాకు సిగ్గు అవుతుంది ఏం అనుకుంటున్నారో చిరాకు వస్తుంది అలాంటి మాటలు చూస్తుంటే . నేను కొంత డిస్టబ్ అయినా అందుకే ఎవరి ఫోటో లు వద్దు రాహుల్ గాంధీ ఫోటో ఒక్కటే పెట్టండి అని చెప్పిన.అన్నీ ఇప్పుడే చెప్పను.సమయం వచ్చినప్పుడు చెప్తా డిస్టబ్ లో ఐతే ఉన్నా.. మే లో చెప్తా ఎవరి వల్ల డిస్టబ్ అయ్యా అనేది చెప్తా పొలిటికల్ గా టెంప్ట్ కావద్దు కోపం లో ఆలోచనలు సచ్చిపోతాయి

ఆలోచించి నిర్ణయం తీసుకుంటా వార్ ప్రకటిస్తే కొనసాగించాలి మే వరకు వ్యూహం లో ఉంటా: నేను డిసైడ్ అయ్యాక వెనక్కి రాను..

ముందుకే వెళ్తా ప్రచార కమిటీ చైర్మన్ పదవి మీద కూడా ఆసక్తి లేదు అప్పట్లో ఉండే హరీష్.. నేను పని పురుగులం అందుకే మేమే రాజకీయాల్లో కనిపిస్తాం ఉమ్మడి జిల్లాలో హరీష్ రావు మీద కోపం తో కాంగ్రెస్ లోకి వెళ్ళలేదు నేను రాజశేఖర్ రెడ్డి గారు..నా మిత్రుడు కుసుమ కుమార్ తో ఆహ్వానిస్తే కాంగ్రెస్ పార్టీ లో నేను ..నా భార్య నిర్మల చేరినం

# ముగిసిన రెండో విడత పంచాయతీ ఎన్నికలు..

### పలుచోట్ల బీఆర్ఎస్, కాంగ్రెస్ హెూరాహెూరీ

తెలంగాణలో ఆదివారం ఉదయం ప్రారంభమైన రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. మధ్యాహ్నం ఒంటి గంటలోపు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి అధికారులు ఓటు అవకాశం కల్పించారు.

హైదరాబాద్: తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికల రెండో దశ పోలింగ్ ముగిసింది. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నం ఒంటి గంటకు ముగిసింది. ఆ సమయంలోపు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వారికి ఓటు హక్కు అవకాశం కల్పించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు రెండో దశలో 193 మండలాల పరిధిలోని 3,911 గ్రామ సర్పంచులు, 29,917 వార్డు సభ్యుల పదవులకు పోలింగ్ జరిగింది.

ఈ దశలో మొత్తం 57,22,465 మంది ఓటర్ల కోసం 38,337 పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో సర్పంచ్ పదవుల కోసం 12,782 మంది అభ్యర్థులు, వార్డు సభ్యుల స్థానాల కోసం 71,071 మంది అభ్యర్థులు తమ అద ృష్టాన్ని పరీక్షించుకున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగనుంది. ఓట్ల లెక్కింపు పూర్తయితే సర్పంచులు, వార్డ్ మెంబర్స్ ఫలితాలను ఎన్నికల అధకారులు ప్రకటించనున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికల పోలింగ్

(మొదటి పేజీ తరువాయి..)

జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేశామని,436 కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపించామని కలెక్టర్ తెలిపారు.కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి వెబ్ కాస్టింగ్ ద్వారా ఆయా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరళిని పరిశీలించడంతో పాటు, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడుపర్యవేక్షించడం జరిగిందన్నారు.అనంతరం మధ్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.ఎన్నికల సాధారణ పరిశీలకులు కార్తీక్ రెడ్డి సుల్తాన్పూర్, తాడ్దాన్ పల్లి, గొంగ్లూరు , సంగు పేట, డాకూర్, మర్వెల్లి, వట్పల్లి, నాగులపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, ఏర్పాట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ ఆందోల్ మండలం డాకూర్, బ్రాహ్మణపల్లి పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి పాండు పాల్గొనగా, జనరల్ అబ్జర్వర్ వెంట హౌసింగ్ పీడీ చలపతిరావు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.


# డబ్బులుంటేనే పూర్తిగా సంతోషంగా ఉంటామని అనుకోవదు

మనం మనశ్శాంతి గా ఉంటేనే సంతోషం

ఆ మన:శాంతి సిఎస్ఐ చర్చ్ ప్రాంగణం లోనే ఉంటది

ఇది మీకు తెలుసు కాబట్టే ఇక్కడ మీరు ఉంటున్నారు

సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్ జాతర , క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదరి, సోదరీమణులకు శుభాకాంక్షలు చెప్పిన జగ్గారెడ్డి




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్ లో ఘనంగా ప్రాంతీయ జాతర మహోత్సవాలుముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి,మెదక్ బిషప్, వివిధ చర్చ్ ల ఫాదర్ లుమీకు అందుబాటులో ఉన్నా లేకున్నా...మీ పనులు పూర్తి చేస్తునే ఉంటా సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్,పలు ప్రాంతాల వందలాదిగా హాజరైన క్రైస్తవులు క్రైస్తవ జాతర మహోత్సవంలో ప్రత్యేక ప్రార్ధనలు ఏసుక్రీస్తును స్మరిస్తూ పాటలు పాడిన యువతీ , యువకులు ఏసుక్రీస్తు నామ స్మరణతో మారు మోగిన సీఎస్ఐ చర్చ్ ప్రాంగణంప్రతి ఏడాది సంగారెడ్డి సీఎస్ఐ చర్చ్ లో నెల రోజుల పాటు జాతర మహోత్సవాలు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ వేడుకల శుభాకాంక్షలు తెలిపిన జగ్గారెడ్డి ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరించిన జగ్గారెడ్డి క్రైస్తవ సోదరులతో తనకు ఉన్న అనుబంధాన్నిజగ్గారెడ్డి గుర్తు చేసుకున్నారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి




**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం గ్రేటర్ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ లో నివసించే కుమార్ (35) గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం జిల్లాకు చెందిన కుమార్ జీవనోపాధికి బొల్లారం రావడం జరిగిందని తెలుసుకున్నారు. మృతుడి కుటుంబానికి పెద్ద దిక్కుగా నిలుస్తూ అంత్యక్రియల నిమిత్తం కుటుంబ సభ్యులకు 10,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి పెద్ద మనసు చాటుకున్నారు. కష్ట సమయంలో అండగా నిలిచిన ఆనంద్ కృష్ణారెడ్డిని బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**



కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే ఎంపీ సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గురుకులకుంట మాధవ తాండ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్దార్ విజ్ఞప్తి చేశారు ఈ మేరకు స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ గురుకులకుంట గ్రామంలో రైతులకు విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని వ్యవసాయదారులకు 60 మోటార్ల కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫారం ను తీసేసి 100 మోటార్ల కెపాసిటీ ఉన్న ట్రాన్స్ఫరని ఏర్పాటు చేసే విధంగా చేస్తామని అన్నారు పోచమ్మ గుడి దగ్గర ఉన్న నీటి సమస్యను వెంటనే బోర్ వేయించి నీటి సమస్య తీర్చే విధంగా కృషి చేస్తానని అన్నారు ప్రభుత్వ పథకాలను అర్హులైన నిరుపేదల అందరికీ ఇప్పిస్తానని వారు అన్నారు చెరువులు కాలువలు మారుమత్తు పనులను వెంటనే చేయిస్తానని అన్నారు పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తానన్నారు ఇంకా ఈ రెండు గ్రామాలు వీధి దీపాలు మురికి కాలువలు సిసి రోడ్లు తాగునీటి సమస్య లేకుండా చేస్తానని తెలిపారు కత్తెర గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలను విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్దలు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే ను కలిసిన నూతన సర్పంచ్‌లు

శాలువాలతో సత్కారం గ్రామ అభివృద్ధికి సమిష్టి కృషికి పిలుపు



**కొండాపూర్ మేజర్ న్యూస్**

మారేపల్లి, హరిదాస్‌పూర్, తమ్మల్‌బాయ్ తండా గ్రామాల టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్‌లు మర్యాద పూర్వకంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నారని, గ్రామాల్లో అభివృద్ధి-సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా పనిచేయాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అందరికీ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, హరిదాస్‌పూర్ మాజీ సర్పంచ్ షఫీ, వెంగళ దాస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాయిబాన్ పేట గ్రామ సర్పంచిగా వాసరి మల్లేశం ఘన విజయం.

**అందోల్ మేజర్ న్యూస్.**



సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండలంలోని సైబన్‌పేట గ్రామ సర్పంచిగా వాసరి మల్లేశం ఘన విజయం సాధించారు. మొత్తం 92 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించడం విశేషం. తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ వాసరి మల్లేశం హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# విత్తన వరి సాగుపై వ్యవసాయ అధికారుల అవగాహన సదస్సు

**జిన్నారం మేజర్ న్యూస్:**

జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని కొడకంచి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నేరుగా విత్తన వరి సాగుపై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు , రైతులకు నేరుగా విత్తనాలు వేసే విధానం, ఖర్చుల తగ్గింపు, దిగుబడి పెంపు అంశాలపై వివరించారు. రైతులు ఈ పద్ధతిని అవలంబించాలని సూచించారు. వాతావరణ పరిస్థితులు, ఉత్పత్తి సామర్థ్యాలను బట్టి పేరుపొందిన సంస్థల విత్తనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గజేంద్ర, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రకుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# నూతన క్రికెట్ అకాడమీని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్




**రామచంద్రపురం మేజర్ న్యూస్**

తెల్లాపూర్ పరిధిలో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వన్ ఛాంపియన్ క్రికెట్ అకాడమీనీ ఆదివారం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తెల్లాపూర్ పరిధిలో క్రీడలకు సంబంధించిన అకాడమీలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.. విద్యార్థి దశ నుండి క్రీడలవై ఆసక్తి పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సోమిరెడ్డి, మల్లారెడ్డి, నాగరాజు, బాబ్జీ, కొమరయ్య, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాభివృద్ధికి కృషి చేస్తా



**పెద్దశంకరంపేట మేజర్ న్యూస్**

మేజర్ గ్రామపంచాయతీ పెద్దశంకరంపేట అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని నూతన సర్పంచ్ జంగం రేణుక అన్నారు. ఆదివారం గురుపాదగుట్ట వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పద్మశాలిసంఘం అధ్వర్యంలో నూతన సర్పంచ్ కు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని సర్పంచ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపి జంగం శ్రీనివాస్, సంఘం బాధ్యులు మల్లేషం, లింగం, కృష్ణమూర్తి, జంగం రాఘవులు, రవి, అనిల్, అరుణ్, ఉపేందర్ తదితరులున్నారు

# నంగునూరు మండలం లో 90 శాతం పోలింగ్

**మేజర్ న్యూస్, నంగునూరు:-**

నంగునూరు మండలం లో 25 గ్రామ పంచాయతీలకు రెండు సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మండలంలో మొత్తం 30,950 ఓట్లకు గాను 27,790 పోలై 89.79 శాతం ఫలితం నమోదైంది. 23 గ్రామాలకు జరిగిన రెండో విడత ఎన్నికల్లో అత్యధికంగా బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ స్థానాలు గెలిచాయి. రెండో స్థానంలో స్వతంత్ర అభ్యర్థులు నిలిచారు. గెలిచిన వారు అప్పలాయ చెరువు నుంచి పెద్దమ్మల సత్యం, దర్గపల్లి నుంచి పెంబర్ల శైలజ రమేశ్, జేపీ తాండా నుండి మాలోతు రజిత, మైసంపల్లి నుంచి సోమిరెడ్డి నరేశ్ రెడ్డి, ఖానాపూర్ నుంచి బాల్ద మల్లేశం, కొండంరాజ్ పల్లి నుండి అరుణా బాయి సిల్వేని, ముండ్రాయి నుంచి ఆవుదొడ్డి చామంతి వెంకటేశ్, అక్కెనపల్లి నుండి పోతురాజు రేణుకా రమేశ్, సిద్దన్నపేట నుండి సంగు పురేందర్, నాగరాజు పల్లి నుండి ముక్కెర లింగం, ఘణపూర్ నుండి గణపురం సాయిలు,గట్ల మల్యాల నుంచి ఇంగ నరేశ్, అంక్షాపూర్ నుండి మయోజు పద్మ, కోనాయిపల్లి నుండి చారగొండ మానస,వెంకటాపూర్ నుంచి రేకుల పల్లి సంతోష్ రెడ్డి, రాంపూర్ నుండి గోఖ మహిపాల్ రెడ్డి, మగ్దుంపూర్ నుండి పాకాల శ్రీనివాస్ , నర్మెట నుంచి శనిగరం స్వాతి బాబు, బద్దిపడగ నుండి మంద లక్ష్మి రాజు, రాజగోపాల్ పేట నుండి చేర్యాల వాణి,పాలమాకుల నుండి పొతరబోయిన ఓజయ్య నంగునూరు నుండి సనాదుల బాల పోచయ్య లు గెలుపొందారు. అనంతరం ఉపసర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు.



# కుకునూరుపల్లి మండలం సాకారం చేసిన కేసీఆర్ రుణం తీర్చుకోవాలి....

## గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి...

## బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి మల్లం కనుకవ్వ ఐలయ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి....

## ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి....

**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

కుకునూరుపల్లి మండలం 30 ఏళ్ల కల సహకారం చేసిన కెసిఆర్ రుణం తీర్చుకోవాలనిఎమ్మెల్సీ యాదవ రెడ్డి అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని మల్లం కనుకవ్వ ఐలయ్య కు మద్దతుగాఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కుకునూరుపల్లి మండలం సాకారం చేసిన కెసిఆర్ రుణం తీర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుకునూరుపల్లి అన్ని రంగాల్లో గ్రామాన్ని అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళు గడుస్తున్న గ్రామపంచాయతీలు అభివృద్ధి కుట్టు పడిందని మండిపడ్డారు. సబండ వర్గాల మద్దతుతో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని మల్లం కనుకవ్వ ఐలయ్యను భారీ మెజారిటీతో మీ అమూల్యమైన ఓటు బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సబండ వర్గాల నాయకులు బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కల్హేర్, నిజాంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం







**నిజాంపేట్ మేజర్ న్యూస్**

నారాయణఖేడ్ నియోజకవర్గంలోని కల్హేర్, నిజాంపేట్, మండలకు చెందిన కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కి మద్దతుగా ఆదివారం ప్రచారంలో భాగంగా పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రనులను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఇంత పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నందుకు మండల ప్రజలందరికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క పేదవానికి అందే విధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పేద ప్రజల కోసం కృషి చేయాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు ఇండ్లు లేని ప్రతి పేదవాడికి ఇండ్లను అందివ్వాలి ఉద్దేశంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను పెద్ద మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను ఎమ్మెల్యే సంజీవరెడ్డి విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో వారి వెంట బిబి పేట్ , నాగ్ధర్, మునిగేపల్లి, కల్హేర్, గ్రామ ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు వార్డు సభ్యులు గ్రామాల పెద్దలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# రెండవ విడత ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించు కున్న 2,60,820 మంది ఓటర్లు

## మొత్తం పోలింగ్శాతం 87. 06 %



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి.....**

జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో మొత్తం 87.06 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.రెండవ విడతగా ఆందోల్, చౌటకూర్, ఝరాసంగం, కోహీర్, మొగుడంపల్లి, మునిపల్లి, పుల్కల్, రాయికోడ్, వట్పల్లి, జహీరాబాద్ మండలాలలో ఆదివారం పోలింగ్ జరిగింది.ఈ 10 మండలాల్లో కలిపి మొత్తం 2,99,578 మంది ఓటర్లు ఉండగా, వీరిలో 2,60,820 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో మొత్తం 87.06 శాతం పోలింగ్ నమోదైంది.మండలం వారీగా పోలింగ్ వివరాలు.అందోల్ మండలం మొత్తం ఓటర్లు: 31,248,ఓటేసిన వారు: 27,491 పోలింగ్ శాతం: 87.98%,చౌటకూర్ మండలం మొత్తం ఓటర్లు: 17,534,ఓటేసిన వారు: 15,337 పోలింగ్ శాతం: 87.47%,ఝరాసంగం మండలం మొత్తం ఓటర్లు: 35,848,ఓటేసిన వారు: 31,756 పోలింగ్ శాతం: 88.59%, కోహీర్ మండలం మొత్తం ఓటర్లు: 37,613,ఓటేసిన వారు: 31,905 పోలింగ్ శాతం: 84.82%,మొగుడంపల్లి మండలం మొత్తం ఓటర్లు: 27,859,ఓటేసిన వారు: 23,819 పోలింగ్ శాతం: 85.50%,మునిపల్లి మండలం మొత్తం ఓటర్లు: 34,000 ఓటు వేసిన వారు: 30,323,పోలింగ్ శాతం: 89.19%, పుల్కల్ మండలం మొత్తం ఓటర్లు: 21,568,ఓటేసిన వారు: 18,830,పోలింగ్ శాతం: 87.31%, రాయికోడ్ మండలంమొత్తం ఓటర్లు: 32,459, ఓటేసిన వారు: 28,693,పోలింగ్ శాతం: 88.40%,వట్పల్లి మండలంమొత్తం ఓటర్లు 24,704,ఓటేసిన వారు: 21,717,పోలింగ్ శాతం: 87.91%,జహీరాబాద్ మండలంమొత్తం ఓటర్లు: 36,745,ఓటేసిన వారు: 30,949,పోలింగ్ శాతం: 84.23%.

# రాయిపల్లి గ్రామ సర్పంచ్ గా గోవర్ధన్ రెడ్డి విజయం

## బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు... అభివృద్ధికి మలుపు..!



**జహీరాబాద్, మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని రాయిపల్లి (డి) గ్రామ సర్పంచ్ గంగారం గోవర్ధన్ రెడ్డి ఘన విజయం సాధించారు. మొత్తం 103 ఓట్ల మెజారిటీతో ఆయన విజయం సాధించడం విశేషం.తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ గోవర్ధన్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, మాజీ మంత్రి హరీష్ రావుల సహకారంతో గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. విజయం సాధించిన వార్డు సభ్యులు, ఈ సంబరాల కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏసురత్నం, పార్టీ సీనియర్ నాయకులు చిరంజీవి రెడ్డి, విఠల్ రెడ్డి, విజయ్ కుమార్, పి ఎ సి ఎస్ డైరెక్టర్ చాకలి రవి కుమార్, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ పాటిల్, సంజీవరెడ్డి, రాజశేఖర్, అమర్నాథ్ రెడ్డి, గొల్ల రాజు, మంద ప్రభు పాటిల్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ నీటి సరఫరాఅంతరాయం.

## ఈ.ఈ విజయలక్ష్మి.

**సంగారెడ్డి మేజర్ న్యూస్...**

.ఇస్నాపూర్ అమీన్పూర్ %డ% ఇంద్రేశం మున్సిపాలిటీ ప్రజలకు తెలియజేయునది ఏమనగా,చిట్కుల్ నుండి ముత్తంగి వరకు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న కారణంగా మిషన్ భగీరథ నీటి సరఫరా పైపులైను షిఫ్ట్ చేస్తున్నందున నీటి సరఫరా లో అంతరాయము ఏర్పడుతుందని.ఈ.ఈ విజయలక్ష్మి తెలిపారు. అందువలన, సోమవారం, మంగళవారం మరియు బుధవారం వరకు నీటి సరఫరా ఉండదని తెలియజేయడమైనది. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని మనవి చేస్తున్నామని అన్నారు.

# వీరేశైవ (లింగబలిజ) సమాజ సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయం

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వీరేశైవ (లింగబలిజ) సమాజానికి చెందిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రెండు విడతల ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర లింగబలిజ అధ్యక్షులు సంగమేశ్వర్ అన్న గారి సతీమణి మల్లేశ్వరి మరవెల్లి గ్రామం, వట్పల్లి మండలంచాట్ల మల్లేశం ఎల్లారం గ్రామం, సదాశివపేట మండలం పట్లోళ్ల మల్లికార్జున్ చందాపూర్ గ్రామం, సదాశివపేట మండలం అమరేశ్వరి శివమణి జీర్లపల్లి గ్రామం, జరా సంఘం మండలం పట్లోళ్ల నాగేందర్ పాటిల్ బోడగం గ్రామం, జరా సంఘం మండలం పడమటి సంఘమని ఈదులపల్లి గ్రామం, జరా సంఘం మండలం వీరేశైవ (లింగబలిజ) సమాజ సర్పంచ్ అభ్యర్థుల ఘన విజయంసంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో వీరేశైవ (లింగబలిజ) సమాజానికి చెందిన అభ్యర్థులు ఘన విజయం సాధించారు. రెండు విడతల ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. రాష్ట్ర లింగబలిజ అధ్యక్షులు సంగమేశ్వర్ అన్న గారి సతీమణి మల్లేశ్వరి మరవెల్లి గ్రామం, వట్పల్లి మండలం చాట్ల మల్లేశం ఎల్లారం గ్రామం, సదాశివపేట మండలం పట్లోళ్ల మల్లికార్జున్ చందాపూర్ గ్రామం, సదాశివపేట మండలం అమరేశ్వరి శివమణి జీర్లపల్లి గ్రామం, జరా సంఘం మండలం పట్లోళ్ల నాగేందర్ పాటిల్ బోడగం గ్రామం, జరా సంఘం మండలం పడమటి సంఘమని ఈదులపల్లి గ్రామం, జరా సంఘం మండలంటేకూరి సోమప్ప డిగే గ్రామం, జహీరాబాద్ మండలం పట్లోళ్ల అమృతప్ప రాజనెల్లి గ్రామం, కోహిర్ మండలం రేఖల వీరమని జగిరాల గ్రామం, రేగోడు మండలం పాంపాడు వీరన్న బరందీబ్బ గ్రామం, అల్లాదుర్గం మండలం పట్లోళ్ల విజయలక్ష్మి చిలపల్లి గ్రామం, మునిపల్లి మండలం ఈ విజయాలు జిల్లాలో వీరేశైవ సమాజ బలాన్ని, ప్రజల విశ్వాసాన్ని చాటుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. గెలుపొందిన సర్పంచులకు సమాజ సభ్యులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు. టేకూరి సోమప్ప డిగే గ్రామం, జహీరాబాద్ మండలం పట్లోళ్ల అమృతప్ప రాజనెల్లి గ్రామం, కోహిర్ మండలం రేఖల వీరమని జగిరాల గ్రామం, రేగోడు మండలం పాంపాడు వీరన్న బరందీబ్బ గ్రామం, అల్లాదుర్గం మండలం పట్లోళ్ల విజయలక్ష్మి చిలపల్లి గ్రామం, మునిపల్లి మండలం ఈ విజయాలు జిల్లాలో వీరేశైవ సమాజ బలాన్ని, ప్రజల విశ్వాసాన్ని చాటుతున్నాయని నాయకులు అభిప్రాయపడ్డారు. గెలుపొందిన సర్పంచులకు సమాజ సభ్యులు, గ్రామ ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

## ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి.





**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..**

..రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మనోరాబాద్ మండలం కాళ్లకల్ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు భారతీ లక్పతి నాయక్ పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని, పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రతి పోలింగ్ కేంద్రంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆమె తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు రాకుండా పోలింగ్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తూప్రాన్ మండలంలో గెలిచిన సర్పంచులు వీరే,

**తూప్రాన్**



తూప్రాన్ మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. అత్యధికంగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు బలపరిచిన సర్పంచులు గెలిచారు. 1.వట్టూర్ ఆకుల శ్రీనివాస్ (60) 2.నాగులపల్లి అక్కంగారి శ్రీలత శ్రీనివాస్ రెడ్డి, (46) 3.ఇస్లాంపూర్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి, (443) 4.ధాతర్ పల్లి చింతల జయరామ్,(16)5.గుండ్రెడ్డిపల్లి దోమలపల్లి యాదమ్మ కృష్ణ,6.మల్కాపూర్ పంజాల ఆంజనేయులు గౌడ్ (286)7.కొనాయిపల్లిపిబి కంకణాల నాగమణి(86)8.నర్సంపల్లి ధారావత్ భాస్కర్ నాయక్,(11)9.వెంకటాయపల్లి బండకాడి హరీష్ గౌడ్,(323)10.కిష్టాపూర్ చుక్క హిమబిందు శ్రీశైలం ముదిరాజు 11.యావాపూర్ యాంజాల స్వామి (150)12.ఘనపూర్ సబ్బాని వెంకటేష్(91) 13.ఇమాంపూర్ బక్క స్వరూప నవీన్ గౌడ్ (63)14.వెంకటరత్నపూర్ కిచ్చిగారి భాగ్యలక్ష్మి సంజీవులు(18) ఎన్నికయ్యారు.

# అభివృద్ధికి మలుపు... గాయత్రి రుద్ర కృష్ణ గెలుపు..

**జహీరాబాద్, మేజర్ న్యూస్ :**



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండల పరిధిలోని చిన్న చెల్మేడ గ్రామంలో 1980 సంవత్సరంలో ఏర్పడిన పంచాయతీలో ఇప్పటి వరకు ఆ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి విజయం సాధించలేరు. 1980 సంవత్సరం కల 2025 సంవత్సరం డిసెంబర్ 14న చిన్న చెల్మేడ గ్రామ పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి గాయత్రి రుద్ర కృష్ణ విజయం సాధించారు. స్థానిక మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హామిచ్చారు. ఈ విజయానికి సహకరించిన గ్రామస్తులకు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం టపాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.

# ప్రశాంతంగా ముగిసిన రెండవ విడత ఎన్నికల పోలింగ్

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన మెదక్ ఆర్డీవో రమాదేవి.



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి...**

.రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. మెదక్ మండలం పాతూరూ గ్రామపంచాయతీలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని, పోలింగ్ కేంద్రం లోని ఏర్పాట్లను,వసతులను పరిశీలించారు. హెల్ప్ డెస్క్, మెడికల్ క్యాంపు, దివ్యాంగుల కోసం ఏర్పాటు చేసిన వీల్ చైర్స్, తదితర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని ఆర్డిఓ తెలిపారు



# బిఎంఎస్ యూనియన్ వారి జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని జీడిమెట్ల చౌరస్తాలో కుత్బుల్లాపూర్ మండల్ బి.ఎం.ఎస్ యూనియన్ వారి జెండాను బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికే అందేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు రవిశంకర్ యూనియన్ అధ్యక్షులు వెంకట్ మహేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బిఎంఎస్ నాయకులు శ్రీవాత్సవ, శంకర్, బాలయ్య, శేఖర్, రాజు, కాశయ్య గోవింద్, ఎట్టయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కుంటా సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, కాలే, నాగేష్, నరేందర్ రెడ్డి సమ్మెనేత బాల మల్లేష్, రాయ్, అనిల్, ఆనంద్ బాబు, బేకు అశోక్, కాలే గణేష్, జయం చారి, చెరుకూరి కృష్ణ, రాజు యాదవ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వశక్తితో ఎదగాలి

## కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్





కొంపల్లి మేజర్ న్యూస్ : యువత స్వశక్తితో ఎదిగి వ్యాపార రంగంలో రాణించి అభివృద్ధి చెందాలని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ యువతకు పిలుపునిచ్చారు. ఆదివారం 119 డివిజన్ సీనియర్ నాయకులు మోహన్ ముదిరాజ్, శేఖర్ ముదిరాజ్ లు ఆదివారం డైమండ్ పాయింట్ చౌరస్తాలో మధురై తాటి బెల్లం టీ, కాఫీ, స్టాల్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, ఓల్డ్ బోయిన్పల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ లు హాజరై రిబ్బన్ కట్ చేసి స్టాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఇష్టపడి, కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో 119 డివిజన్ సీనియర్ నాయకులు కుతాడి రవికుమార్, బుర్రి యాదగిరి, శ్యామ్, మక్కల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో సమయాంతర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్, కీసరలో 5వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, సాంస్కృతిక వైభవంతో నిర్వహించబడ్డాయి. మంచి చెడుపై, ధర్మం అధర్మంపై విజయం సాధించడమే అన్న భావాన్ని ప్రతిబింబించే 'సమయాంతర్' అనే ఇతివృత్తంతో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్ శ్రీ సుశీల్ గారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సైనిక్ వెల్ఫేర్ డైరెక్టర్, కల్నల్ రమేష్ కుమార్ హాజరు కాఈగా గే మోటివేషనల్ స్పీకర్ మరియు ఐఏఎస్ మెంటార్ ఆకెళ్ల రాఘవేంద్ర గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉత్తేజపరిచే సందేశాన్ని అందించారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, సంగీత కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు సమయాంతర్ ఇతివృత్తాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తూ, నైతిక విలువలు, ధైర్యం, సత్యం మరియు ధర్మ మార్గాన్ని ప్రతిపాదించాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీలత విద్యార్థుల ప్రతిభను అభినందిస్తూ, వారి సర్వతోముఖాభివృద్ధికి పాఠశాల తీసుకుంటున్న కృషిని వివరించారు.

## జంతు పోషణ, స్మార్ట్ ఫీడ్ టెక్నాలజీలో విప్లవానికి బీజం

**- ఇండియా, నార్వే మద్దతుతో ఎల్మెంటోజ్ రీసెర్చ్‌కు సీడ్ ఫండింగ్**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: పౌల్ట్రీ, ఆక్వాకల్చర్, పెట్ ఫుడ్ రంగాల కోసం ప్రెసిషన్ యానిమల్ హెల్త్ న్యూట్రిషన్, స్మార్ట్ ఫీడ్ సొల్యూషన్స్ అభివృద్ధిలో ముందుండే ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ తన తొలి సీడ్ ఫండింగ్ రౌండ్ విజయవంతంగా ముగించింది. ఈ పెట్టుబడి భారతదేశం, నార్వేలోని ఏంజెల్ ఇన్వెస్టర్ల నుంచి లభించింది. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు, సీఈఓ డాక్టర్ జయశంకర్ దాస్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రధాన దేశమైన భారతదేశం, కేవలం ఆహార భద్రతకే కాదు, పోషక భద్రతకు కూడా అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా ఎల్మెంటోజ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ సహ-వ్యవస్థాపకులు, సీటీఓ డాక్టర్ పద్మజ మోహంతి మాట్లాడుతూ పురుగులు ప్రకృతిలోనే అత్యంత సమర్థవంతమైన బయో-కన్వర్టర్లు అన్నారు. ఎల్మెంటోజ్‌లో అవే సస్టైనబుల్ ప్రోటీన్ భద్రతకు ప్రధాన శక్తిగా మారుతున్నాయన్నారు. ఈ సందర్భంగా నార్వేకు చెందిన ఏంజెల్ ఇన్వెస్టర్ క్రిస్టెన్ హ్వామ్ మాట్లాడుతూ పోషక భద్రత ప్రపంచంలోనే అత్యంత అత్యవసరమైన అంశంగా మారుతుందన్నారు. ఎల్మెంటోజ్ నిర్మిస్తున్నది కేవలం ఒక కంపెనీ మాత్రమే కాదని, ఇది సస్టైనబుల్ ఫుడ్ సిస్టమ్స్ భవిష్యత్తును రూపుదిద్దే మార్పు తెచ్చే ప్లాట్‌ఫామ్ అన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి : కూన శ్రీశైలం గౌడ్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో రోజువారీ కార్యాచరణలో భాగంగా గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్, జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్ప ప్రజల ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిశారు. ఈ సందర్భంగా గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్లో నూతన బ్రిడ్జ్ ఏర్పాటుకు కృషి చేయాలని, అలాగే జగద్గిరిగుట్ట రాజీవ్ గృహకల్పలో ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని బడానాయకుల నుండి రక్షించాలని కోరడం జరిగింది. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లెనిన్ నగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తారసింగ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్, సాయిలు, జనరల్ సెక్రటరీ రాజారెడ్డి పింగళి, కార్యవర్గం సభ్యులు, రాజీవ్ గృహకల్ప కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్ పరిసేర్ల లక్ష్మణ్ రావు, వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, రాము, ముస్తఫా, చంద్రశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ యువరాజ్, కార్యవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేపటి ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాలపై ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్ 2025



ఖైరతాబాద్ మెజర్ న్యూస్ : వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేసే లక్ష్యంతో "రేపటి ప్రపంచానికి అవసరమైన నైపుణ్యాల నిర్మాణం" అనే అంశంపై ఎడ్యుకేషన్ కాన్‌క్లేవ్%-%2025ను ఎక్సలెన్సియా స్కూల్స్ %డ% జూనియర్ కాలేజీలు, క్వాంటియం ఇంటర్నేషనల్ స్కూల్ సహకారంతో హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. విద్య, పాలన, సాంకేతికత, కార్పొరేట్ లెర్నింగ్ రంగాల్లో అనుభవజ్ఞులైన జాతీయ స్థాయి నాయకులు ఈ సదస్సులో పాల్గొని తమ అనుభవాలు, సూచనలు పంచుకోనున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు నేటి విద్యా వ్యవస్థలో ఎదుర్కొంటున్న సవాళ్లు, భవిష్యత్ అవసరాలపై స్పష్టతనిచ్చే ఉద్దేశంతో ఈ కాన్‌క్లేవ్‌ను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మార్కులు, డిగ్రీలకే పరిమితం కాకుండా విమర్శనాత్మక ఆలోచన, అనుకూలత, నైతిక నాయకత్వం, జీవితాంతం నేర్చుకునే దృక్పథం వంటి నైపుణ్యాల ప్రాధాన్యతపై విస్తృతంగా చర్చ జరగనుంది. ఈ కార్యక్రమంలో డా. జయప్రకాశ్ నారాయణ్ (మాజీ ఐఏఎస్), శ్రీ డి. చక్రపాణి ఐఏఎస్ (రిటైర్డ్), డా. రాఘవేంద్ర హునస్గి (గ్లోబల్ సీఈఓ, టెక్నాలజిస్ట్), శ్రీ తిరుమల అరోహి మామునూరు (కాగ్నిజెంట్ చీఫ్ లెర్నింగ్ ఆఫీసర్) వంటి ప్రముఖులు పాల్గొననుండగా, అంతర్జాతీయ స్థాయి లీడర్‌షిప్ కోచ్ ప్రొఫెసర్ సత్య కిరణ్ శాస్త్రి మోడరేటర్‌గా వ్యవహరించనున్నారు. డిసెంబర్ 13న మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సైబర్ గార్డెన్స్‌లో జరిగే ఈ కాన్‌క్లేవ్ విద్యార్థుల భవిష్యత్తు ప్రయాణానికి దిశానిర్దేశం చేస్తుందని, తల్లిదండ్రులకు సరైన మార్గదర్శకత్వం అందిస్తుందని నిర్వాహకులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్




కుత్బుల్లాపూర్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని జగద్గిరి నగర్ లో ద్రోణ చారి స్వామి వారి నివాసంలో ఆదివారం ఘనంగా అయ్యప్ప స్వామి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో ఎమ్మెల్యే కే.పీ. వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తుల క్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్రా అశోక్, పుప్పాల భాస్కర్, వెంకటేశ్వర ఆలయ మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు అంజన్ గౌడ్, మెట్ల శ్రీను, స్థానికులు, అయ్యప్ప స్వాములు, తదితరులు పాల్గొన్నారు.



గౌరీ శంకర్ కాలనీ లో జంగయ్య గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి 18వ మహాపడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న పి విజయ రెడ్డి. మేజర్ న్యూస్/ జూబ్లీహిల్స్

## ఘనంగా దూద్ బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ

**మూడవ వార్షిక మహోత్సవ కార్యక్రమం**



చార్మినార్, మేజర్ న్యూస్: దూద్ బౌలి శ్రీ పైనీరు ముత్యాలమ్మ దేవాలయ మూడవ వార్షిక మహోత్సవ కార్యక్రమం ఆదివారంనాడు ఘనంగా జరిగింది. అమ్మవారి మహా అలంకరణ. అభిషేకంలోతోపాటు మహిళలచే కుంకుమార్చన, మహా హారతి ఘనంగా నిర్వహించారు. అనంతరంతీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పైనీరుముత్యాలమ్మ దేవాలయం సభ్యులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి సభ్యులు, బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దోరేటి ఆనంద్ గుప్త. అధ్యక్షులు కట్టా వెంకటాచలం ముదిరాజ్, ఉపాధ్యక్షులు వలబోజు శ్రీనివాస చారి. ప్రధాన కార్యదర్శి కట్టనరసింహారావు ముదిరాజ్. కోశాధికారి బుస్సా సంతోష్ కుమార్ గుప్తా, ఆలయ కమిటీ ప్రతినిధులు రాజుతో పాటు వాసవి భవనం ట్రస్ట్ ప్రతినిధులు నాగమల్ల సాంబయ్య. కూన లక్ష్మణ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రెండవ ఫేజ్ పోలింగ్ శాతం 88.80 ,%

## మొత్తం 1,72, 656ఓట్లలో పోలైన ఓట్లు 1,53,313

## మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..**

.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సెకండ్ ఫేజ్ ఎన్నికల పోలింగ్ 88.80% శాతం నమోదు అయింది. చేగుంట, మనోరాబాద్, మెదక్, నార్సింగి, నిజాంపేట్, రామాయంపేట, శంకరంపేట (ఆర్), తూప్రాన్ రూరల్ మండలాల్లో ఆదివారం రెండో విడత పోలింగ్ నిర్వహించారు. రెండో విడత గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని08 మండలాల్లో కలిపి మొత్తం 1,72,656 ఓట్లు ఉండగా, 1,53,313 పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాత పోలింగ్ ముగిసే సమయానికి 88.80 %శాతం పోలింగ్ నమోదు అయింది.మండలాల వారిగా ఓటర్లు.. నమోదు అయిన పోలింగ్ శాతం.చేగుంటమండలంలో మొత్తం ఓటర్లు 32,197మంది ఉండగా,28,287 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.86 %శాతం నమోదు అయింది.మనోరాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 21,016 మంది ఉండగా, 18,988 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 90.35 %శాతం నమోదు అయింది.మెదక్ మండలంలో మొత్తం ఓటర్లు 21,056 మంది ఉండగా, 19,295 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 91.64%శాతం నమోదు అయింది.నార్సింగి మండలంలో మొత్తం ఓటర్లు 13,401మంది ఉండగా, 11,928 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.89.01 %శాతం నమోదు అయింది.శంకరంపేట (ఆర్) మండలంలో మొత్తం ఓటర్లు 29,888 మంది ఉండగా, 26,803 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 89.68 %శాతం నమోదు అయింది.తూప్రాన్ మండలంలో మొత్తం ఓటర్లు 14,982 మంది ఉండగా, 13,181మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 87.98% శాతం నమోదు అయింది.నిజాంపేట్ మండలంలో మొత్తం ఓటర్లు 20,323 మంది ఉండగా, 17,330మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.85.27% శాతం నమోదు అయింది.రామాయంపేట మండలంలో మొత్తం ఓటర్లు 19,793 మంది ఉండగా, 17,501మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 88.42% శాతం నమోదు అయింది

# మునిపల్లి మేజర్ న్యూస్

## మండలంలో మొత్తం 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.

1. హైద్లాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ అభ్యర్థి తలారి రమేష్ 2. మల్లారెడ్డి పేట లో ఈర్లపల్లి రాజు , బీఆర్ఎస్ 3. గొర్రె ఘాట్ లో పి. స్వాతి బీఆర్ ఎస్4. మొగ్దుంపల్లి లో సరళ బీఆర్ ఎస్5. మక్త క్యాసారం లో చాకలి శివలీల బీఆర్ఎస్ 6. ఖమ్మం పల్లిలో గుజ్జరి ప్రభు దాసు(పాండు) కాంగ్రెస్7. చీలపల్లిలో పట్టోళ్ల విజయలక్ష్మి, కాంగ్రెస్8. ఇబ్రహీంపూర్ లో ల్యాగల అశోక్ కాంగ్రెస్ 9. బోడపల్లిలో గొల్ల అశోక్ కాంగ్రెస్ 10. అల్లాపూర్ లో నారాయణ కాంగ్రెస్ 11. పిల్లోడి లో డప్పు సువర్ణ కాంగ్రెస్ 12. పోల్కంపల్లిలో వీరేశం కాంగ్రెస్ 13. బుసారెడ్డిపల్లిలో హస్నాబాద్ రేణుక కాంగ్రెస్ 14. పెద్దలోడిలో హనుమంతు రాజు , స్వతంత్ర15. బొడ్మట్ పల్లి లో మల్లీశ్వరి , స్వతంత్ర
16. చిన్నచెల్మెడలో రుద్ర గాయత్రి కాంగ్రెస్ 17. పెద్ద చెల్మెడలో రాధాబాయి జోషీ, కాంగ్రెస్ 18. బుధేరాలో మల్లేష్ కాంగ్రెస్ 19. కంకోల్ లో మమత కాంగ్రెస్ 20. అంతారంలో బి. పవిత్ర కాంగ్రెస్ 21. తక్కడపల్లిలో మాదిగ ఆనంద్ కాంగ్రెస్ 22. మన్సన్ పల్లి లో శ్రీనివాస్ రెడ్డి , కాంగ్రెస్ 23. కల్లపల్లి బేలూర్ లో గొల్ల నరసమ్మ, కాంగ్రెస్ 24. పెద్దగోపులారం బుడ్డ మల్లేశం, కాంగ్రెస్25. గార్లపల్లి ఈశ్వరప్ప కాంగ్రెస్ 26. తాటిపల్లి లో రాములు, కాంగ్రెస్27. మునిపల్లిలో సౌందర్య కాంగ్రెస్ 28. మల్లికార్జునపల్లిలో బేగరి మల్లేశం బీఆర్ ఎస్ 29. మేళాసంగం లో లక్ష్మి కాంగ్రెస్ 30. లింగంపల్లిలో ఇర్ఫాన్ పటేల్ బీఆర్ ఎస్



# ఎమ్మెల్యే ను కలిసిన నూతన సర్పంచ్ లు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

మారేపల్లి, హరిదాస్పూర్, తమ్మల్‌బాయ్ తండా గ్రామాల టిఆర్ఎస్ బలపరిచిన సర్పంచులు, వార్డు మెంబర్లు, ఉపసర్పంచ్‌లు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే వారిని శాలువాలతో సత్కరించారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నారని, గ్రామాల్లో అభివృద్ధి-సంక్షేమ పథకాలు సమర్థవంతంగా ప్రజలకు చేరేలా పనిచేయాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అందరికీ తన సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు విట్టల్, హరిదాస్పూర్ మాజీ సర్పంచ్ షఫీ, వెంగళ దాస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని పరిశీలించిన జిల్లా కలెక్టర్..







**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....**

రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ఆదివారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన వెబ్‌కాస్టింగ్ కంట్రోల్ రూమ్ నుండి పోలింగ్ సరళిని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, డిపిఓ యాదయ్య, ఈడియం సందీప్, తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. క్రిటికల్ మరియు సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించిన మొత్తం 96 పోలింగ్ కేంద్రాల్లో జరుగుతున్న పోలింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కార్యాలయంతో పాటు రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం నేరుగా వెబ్‌కాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.అలాగే మంది సూక్ష్మ పరిశీలకులను34 (మైక్రో అబ్జర్వర్లు) నియమించి, పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు వారు వివరించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత డిపిఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.